తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
24 ఫిబ్రవరి 2025
పేజీలు : 08

# లొంగిపోయిన 9 మంది మావోయిస్టులు

## ములుగు పోలీసుల ఆధ్వర్యంలో జనజీవన స్రవంతిలోకి..



వార్త మెయిన్ 12లో



# వ్యక్తిపై ఫారెస్ట్ అధికారుల దాడి

- విచక్షణా రహితంగా కర్రలతో బాదిన వైనం
- కాళ్ల మీద పడ్డ కనికరం చూపలే
- మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం : ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ..

వార్త మెయిన్ 3 లో

# రాజలింగమూర్తి హత్య ఘటనలో 10మందిపై కేసు..

- 7గురు అరెస్టు.. పరారీలో ముగ్గురు..
- పరారీలో ఉన్న వారిలో బీఆర్ఎస్ ముఖ్యనేత కొత్త హరిబాబు..
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ..

వార్త మెయిన్ 12లో





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల
# గెలుపు ఖాయం

- పట్టభద్రుల సమస్యలు,ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తాం
- కాంగ్రెస్, బిఆర్ఎస్ లోపకారి ఒప్పందం
- కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తిన కేంద్రమంత్రి బండి సంజయ్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** పట్టబద్రులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ, పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ సంఘాలు, అనేక విధమైన సమస్యలతో సతమవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ రెండు లోపాయ కారి ఒప్పందంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కరువైనప్పటికీ పోటీ చేస్తున్నారని అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి గెలుపు పై అనుమానంతోనే ముఖ్యమంత్రి స్వయంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మిగతా 2లో..

## నా భర్త హత్య వెనుక
# బీఆర్ఎస్ నేతల కుట్ర

## మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నా భర్త హత్య వెనుక బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో ఈ నెల 19న జరిగిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య ఉదంతంపై ఆయన భార్య సరళ ఆదివారం మీడియా సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త హత్యకు మాజీ సీఎం కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబులే కారణమని ఆరోపించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ లో జరిగిన అక్రమా పై కోర్టులో కేసు వేసినందుకే తన భర్తను హత్య చేశారని తెలిపారు. హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చెప్పుకున్నారని, ఇపుడు ఆయన ప్రధాన అనుచరుడే హత్యకు సూత్రదారుడిగా వ్యవహరించినట్లు బట్టబయలు అయిందని చెప్పారు. దీన్ని బట్టే అర్థమవుతోందని హత్య వెనుక ఎవరెవరి హస్తాలు వున్నాయో, హత్యకు గల కారణం ఏమిటో అని అన్నారు. చిన్న భూమి తగాదా విషయంలో ఈ హత్య జరగలేదని భూమి విషయంలో హత్య జరిగితే భూ వివాదంతో ఎలాంటి సంబంధం లేని కొత్త హరిబాబు ప్రమేయం ఎందుకు వుందని ప్రశ్నించింది. తన భర్త హత్య కేసు నమోదు సమయంలో నేను ఇచ్చిన సమాచారం వేరని, పోలీసులు మరోలా నమోదు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య కేసును సీబిసిఐడి దర్యాప్తు బృందం చేత విచారణ జరిపించి హత్య తో సంబంధం వున్న గండ్ర వెంకటరమణా రెడ్డి, కొత్త హరిబాబు లకు ఉరి శిక్ష వేసి మా కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# రాణి రుద్రమ, రాణా ప్రతాప్ లను పరామర్శించిన కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్



నర్సంపేట ఫిబ్రవరి 23( జనం సాక్షి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తల్లి గోగుల జయశ్రీ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం నర్సంపేట లోని వారి స్వగృహం నందు కీ.శే. జయశ్రీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని, ఈ ప్రాంత ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న అంజిరెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఎర్రవెల్లి రఘునాథ్, గోమాస శ్రీనివాస్, ఆరు ముళ్ళ కోసం మున్సిపాలిటి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన అభ్యర్థికే డిగ్రీ అతిథి ఆధ్యాపకుల సంఘం మద్దతు



మహా ముత్తారం ఫిబ్రవరి 23 ( జనం సాక్షి)గత పది సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వెట్టిచాకిరి చేస్తూ ఉన్నటువంటి డిగ్రీ అతిథి అధ్యాపకుల సేవలను గుర్తించి వారికి గౌరవ వేతనాన్ని 50 వేలకు పెంచుతున్నట్లు తమ మేనిఫెస్టోలో చేర్చి దాని మనుగడలో సహకరిస్తున్న రాష్ట్ర ఐటి మంత్రివర్యులు మంథని నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని పెద్దపల్లి జిల్లా డిగ్రీ అతిథి అధ్యాపక సంఘం అధ్యక్షులు ఉడుత ముకుందం , ఉపాధ్యక్షులు అమర్నాథ్ కోరడం జరిగింది. ఈ సమావేశంలో అతిథి ఆధ్యాపకులు మానస, ఫర్జానా, రజిత, కృష్ణ, శ్వేత బిందు, సహజ లు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు



**గణపురం, ఫిబ్రవరి 23 ( జనం సాక్షి ):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శరదృతువు మాఘమాసం, బహుళదశమి ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. గ్రామ దేవతల పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

# జిబిఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- **ఘనంగా 286 వ సేవాలాల్ జయంతి వేడుకలు**



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :** గోరు బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 286వ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల్లో భాగంగా గోర్ సేన, గోర్ మలావ్ వెల్ఫేర్ సొసైటీ , ఎల్ హెచ్ పి ఎస్, సేవాలాల్ సేన , పలు ఎస్టి సంఘాలు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశాయి. ఆదివారము వరంగల్ ఓసిటి నుండి హనుమకొండ దీన్ దయాల్ నగర్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం వరకు బైక్ ర్యాలీ సుమారు 500 మంది కొనసాగింది. ఈ ర్యాలీని గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, గోర్ సిక్వాడి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హట్య నాయక్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సద్గురు సేవాలాల్ మహారాజ్ ప్రపంచానికి దిక్సూచిగా ఉన్నారని, ఆనాడు సేవాలాల్ మహారాజ్ అహింసకు దూరంగా, బంజారా తండాలు గుడాలలో బంజారాలను జాగృతి చేసి, చెడు అలవాట్లకు దూరంగా ఉంచారు, చెడువాలకులను దూరం చేసేందుకు, గోరు బంజారాలను ఐక్యం చేసేందుకు సేవాలాల్ మహారాజ్ విశిష్ట కృషి చేశారు. అలాగే తాను చేసిన సేవలను గుర్తు గా ప్రతి ఏడాది నగరంలో భోగ్ బండారో కార్యక్రమం, ర్యాలీ కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. దేశం లోని గోర్ బంజారాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలవడం జరుగుతుందని, అలాగే రిజర్వేషన్లు సైతం వేరుగా ఉన్నాయని భారత అఖండ దేశంలో 14 కోట్ల మంది బంజారా లు ఉన్నారని దేశమంతా ఒకే సాంస్కృతి సాంప్రదాయాలతో ఉన్న తమకు రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వాలు అందర్నీ ఒకే కేటగిరికి తీసుకువచ్చి తమ వాటాలు ఇవ్వాలని, పార్లమెంటులో 14 కోట్ల ఉన్న మాకు సుమారు 70 ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు. దీన్ దయాల్ నగర్ లో బండారో గ్రేటర్ లోనీ 31 డివిజన్ దీన్ దయాళ్ నగర్ సే వాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో భోగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని బంజారాలు ఐక్యంగా ఉండాలని, సేవాలాల్ సూచించిన మార్గంలో నడవాలని అహింస కు వ్యసనానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ , ఆర్డీవో రమేష్ రాథోడ్ , గోర్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణికుమార్ , సంగెం మాజీ జెడ్పిటిసి వీరమ్మ,గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నునావత్ రవీందర్, కోశాధికారి గుగులోత్ తిరుపతి, సహాయ కార్యదర్శి గుగులోతు వినేష్ , గౌరవ అధ్యక్షులు సుందర్, ఎంఈఓ రాము నాయక్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ హుస్సేన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, సేవల సేన హన్మకొండ అధ్యక్షులు కున్సోత్ మురళి, సిఐ కాశీరాం సంపత్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28న ఢిల్లీలో మాస్ లైన్ సదస్సును జయప్రదం చేయండి

**గంగారం, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**ఫిబ్రవరి 28న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ గంగారం -కొత్తగూడ సంయుక్త మండల కార్యదర్శి పూనెం ప్రభాకర్ కోరారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం అన్నారు. గంగారం మండలం కొడిసేలమిట్టలో ఫిబ్రవరి 28న చలో న్యూఢిల్లీని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మత ఉన్మాదం, పతనం అవుతున్న లౌకిక విలువలు, ఫెడరల్ స్ఫూర్తికి కలుగుతున్న అపార నష్టాల పై ఫిబ్రవరి 28న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మైనార్టీ మతస్థలను, నిమ్న కులస్తులను వేధింపులకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టించడం లేదని పైగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రధాని అమలు చేస్తున్న విధానాల మూలంగా కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు అకాశానికి పెరుగుతున్నాయ అన్నారు. వారి ప్రయోజనాల కోసమే నేడు కేంద్రంలో ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తూ కార్పొరేటర్ దిగ్గజాలకు దోచి పెడుతున్నారని అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న ఇతర అనేక సమ





స్యలను ఆల్ ఇండియా సదస్సులో చర్చించి ప్రజా చైతన్య కర్తవ్యాలను ఆయన అన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 10 నుంచి 25 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను సంఘటిత పర్చనున్నామని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు ఈక భిక్షమ్, మండల నాయకులుతో పాటు రవి, కృష్ణ, రమేష్,నారాయణ,పోతయ్య బాబు, శ్రీకాంత్, స్టాలిన్, నాగరాజు,భరత్, జయపాల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు

- 26 నుండి 28 వరకు కార్యక్రమాలు
- భారీ ఏర్పాట్లు చేస్తున్న కోటగుళ్లు పరిరక్షణ కమిటీ
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**[illegible] (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 26 బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 26న ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంట





లకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 27 గురువారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, 28 శుక్రవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయ శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# కెసిఆర్ జగదీశ్వర్ రెడ్డిల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జంపయ్య

**నర్సంపేట, ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**కెసిఆర్,జగదీశ్వర్ రెడ్డిల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధిలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని తెలుగుదేశం పార్టీ నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు కొక్కు జం పయ్య అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పా టుచేసిన విలేకరుల సమావేశంలో జంపయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ అంటే భయం ఎందుకని కల్వకుంట్ల ఫ్యామిలీకి భయంతో వణికిపోతున్నారని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఫ్యామిలీ తెలంగాణ రాష్ట్ర ప్రాంత అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత ఫామ్ హౌస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని విమర్శించారు. అలాంటి వ్యక్తి మా నాయకుడు గురించి మాట్లాడే హక్కు లేదని ఘా టుగా స్పందించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకి క్షేత్రస్థాయిలో అభిమానులు కార్యకర్తలు ఉన్నారని తెలి పారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావ డం ఖాయమని తెలిపారు.



ప్రాంతాల మధ్య వైశామ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థ బుద్ధితో వ్యవహరించిన కేసీఆర్, ఏపీ ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడునీ విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి దేశవ్యాప్తంగా తిరిగితే తప్పు లేదు కానీ తెలంగాణ గడ్డపై పుట్టిన టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణలో పార్టీలోపేతం కోసం పనిచేస్తే కెసిఆర్‌కు వచ్చిన నష్టం ఏమిటో తెలపాలని కోరారు. చంద్రబాబును విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. టిఆర్ఎస్ విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగు ంటుందని కోరారు. మా నాయకుడిని విమర్శిస్తే చూస్తూ టిడిపి కార్య కర్తలు ఊరుకోరని ఆయన హెచ్చరించారు.

# సిఎం సమావేశాన్ని విజయవంతం చేయ్యాలి ఎమ్మెల్సీ

**చింతలమనేపల్లి,ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులతో ఆదివారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ సమావేశం నిర్వహించరు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లాడుతూ రేపు మంచిర్యాలలో జరిగే సిఎం సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా పట్టభద్రులు సమావేశానికి హాజరై రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా అధ్యక్షులు విశ్వ ప్రసాద్ ఉమ్మ



డి ఆదిలాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గణపతి చింతలమాలపల్లి మాజీ ఎంపీపీ డబ్బులు నాన్నయ్య మండల నాయకులు బింకరి నారాయణ ఉమామహేష్ జునగరి శేఖర్ పట్టభద్రులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న చిట్యాల పోలీసులు

**చిట్యాల, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో టీజీ సెట్ ఎగ్జామ్స్ రెండు సెంటర్లో జరుగుతున్నాయి. ఈ క్రమంలో మోడల్ స్కూల్ కు బదులు వెలుగు స్కూల్‌కు విద్యార్థులు చేరుకున్నారు. తిరిగి మోడల్ స్కూల్‌కి వెళ్లడానికి సమయం లేక అయోమయంలో ఉన్న విద్యార్థులను అక్కడ ఉన్న డ్యూటీ చేస్తున్న ఏఎస్ఐ సమ్మిరెడ్డి



చలించిపోయాడు.వెంటనే విద్యార్థులను సకాలంలో మోడల్ స్కూల్ ఎగ్జామ్స్ సెంటర్ కి తన వాహనంపై చేర్చి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననల ను పొంది, పోలీసుల సేవలను మండల ప్రజలు హర్షిస్తున్నారు .ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నాగరాజు, రమణ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి కుమార్ సునీత దంపతుల కూతురు మానస -అఖిల్ కుమార్‌లా వివాహం గిర్నిబావి జిఆర్ బి ఫంక్షన్ హాల్లో వివాహ వేడుకలు ఆదివారం జరగగా ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన



వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, ములకల సాంబయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతిభావంతులను ఎన్నుకోండి

- ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర శాఖ విజ్ఞప్తి

**నర్సంపేట ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** :తెలంగాణలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతిభవంతులైన ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోగలరని ఉపాధ్యాయ ఎన్నికల్లో ఓటు వేయనున్న ఉపాధ్యాయులకు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర శాఖ తరపున



విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక శాతం జిల్లాలలో వ్యాపించి ఉన్న రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నిక ఈనెల 27వ తేదీన జరగనుందని తెలిపారు కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నల్గొండ వరంగల్ ఖమ్మం నియోజకవర్గాల శాసనమండలి సభ్యులు అనేక విద్యారంగా ఉపాధ్యాయ వర్గ సమస్యలు వేధిస్తున్నాయని వాటి పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థిని గెలిపించాలని కోరారు విద్యారంగంలో నెలకొన్న సందీప్తి పరిస్థితులకు పరిష్కారాన్ని కాబోయే శాసనం శాసనమండలి సభ్యులు చొరవ చూపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎవరెవరు ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు పంజాల వెంకట్, మద్ది కాయల రాంబాబు, రాజేశ్వర్, జె. రవి, శ్రీనివాస్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# సిద్దార్థలో ఘనంగా 20 వసంతాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం 2003-04 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్య



క్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా తాము పాఠశాలలో గడిపిన, చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 20 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకోవడం సంతోషభరితంగా సాగింది. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి శీల్డులు అందించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు మోతె ఇంద్రసేనారెడ్డి, రాజోజు రవీందర్, నూనె రాములు, బియ్యాల సతీష్, దూపటి సుధాకర్, యాకూబ్ రెడ్డి, శ్రీనివాస్, సుభాషిణి, లక్ష్మణ్, నిజాం, కుమారస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, యుగేందర్, సుధాకర్ రావ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టీజీ సెట్

**బోథ్ ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 5 వ తరగతి ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసింది అని బోథ్ గురుకుల ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. పరీక్ష కేంద్రంలో మొత్తం విద్యార్థులు 778 కాగా అందులో 759 పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు.



# సుందర్ రాజు యాదవ్ గెలుపు కోసం మెపా ముమ్మర ప్రచారం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలపరిచి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం చెన్నారావుపేట మండల కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ఆధ్వర్యంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు మండల కేంద్రంలోని పలువురు ఉపాధ్యాయులను కలిసి ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సుందర్ రాజు యాదవ్ గెలుపే బీసీల గెలుపు అని ఇంటింటి ప్రచారాన్ని సుడిగాలి పర్యటన సాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, నీరటి రాజు ముదిరాజ్‌లు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీల ప్రాధాన్యత అవసరమని మన వాదాన్ని గెలిపించాలని, సీరియల్ నెంబర్ 19లో సుందర్ రాజు యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు చిరంజీవి, సింగారపు రామకృష్ణలు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి గడపగడపకు సుందర్ రాజు యాదవ్ కరపత్రాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నం కృష్ణ, హంస ప్రతాప్, అనిల్, రాజు, రామచందర్, సాయి మల్లు, రవీందర్‌లతో పాటు పలు కళాశాలల అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, దాతల కోరిక మేరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 316వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం దాసి రమాదేవి జ్ఞాపకార్థం దాసి ఉమాదేవి - సదానందం సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు దాసి ఉమాదేవి - సదానందం, చిప్ప అజయ్, రాజేందర్, మేకల మల్లేష్, చిలుముల మల్లేష్, క్యాతన్ శ్రీనివాస్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, చెందుపట్ల లింగమూర్తి, యండి యుసుఫ్, కొలవురి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

◆ **బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి దిశా నిర్దేశం చేసి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను సీఎం రేవంత్ సిద్ధం చేస్తున్నారన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కాటారం, ఫిబ్రవరి 23, (జనంసాక్షి):**కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు తలపించే విధంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్‌లో కాలం గడిపారు. పదో తరగతి పాసై 20 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, ఉపాధ్యాయులు జీవన్ రెడ్డి, మధు, జేసుదాసు, రఘు, శ్రీనివాస్, రమేష్,, శరన్ రోజ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి శంకర్ ,మహేష్, మజ్హర్, రాజబాబు, సుధాకర్,కరుణాకర్ ,అశోక్ ,రాజశేఖర్ , నరేష్, వేణు, శ్రీదేవి ,శైలజ, లక్ష్మీ ,సుబంద, పుష్పలత పాల్గొన్నారు.




# బంజారా అభ్యున్నతికి సేవాలాల్ సేవలు అమోఘం

◆ **బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :**బంజారాల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ సేవలు అమోఘం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వినోద్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారిని, మేరమ్మ యాడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. సేవాలాల్ బంజారా సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవలను అందించారాని కొనియాడారు. బంజారా సమాజ సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరి కృష్ణ, బంజారా ప్రతినిధులు, బంజారా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

◆ **బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :**క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ మైదానంలో బెల్లంపల్లి ప్రీమియర్ లీగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా భావించి క్రీడాస్ఫూర్తిని చాటాన్నారు. అనంతరం క్రీడా జెండా ఆవిష్కరించి, బ్యాటింగ్ చేసి ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

◆ **నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ తల్లి కోల రాజమ్మ ఆదివారం మరణించగా ఆమె స్వగృహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.అనంతరం మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాల్లపెల్లి నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేశ్ యాదవ్, మాజీ ఎంపిటిసి గుగులోతు ఈర్య నాయక్, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, బొంత శ్రీను, జోరు వీరయ్య గౌడ్, జయేందర్ రెడ్డి, లక్క రాజు, జెట్టబోయిన బద్రి, గుగులోత్ నాని, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నీటి తొట్టి నిర్మించండి సారూ



**ఖానాపూర్ ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రహరీ గోడను ఆనుకొని రోడ్డు పక్కన నిర్మించిన పశువుల నీటి తొట్టిని పునర్నిర్మించాలని రైతులు కోరుతున్నారు. గతంలో పశువులకు సౌకర్యంగా ఉండే విధంగా తొట్టిని నిర్మించి పశువుల దాహార్తిని తీర్చినప్పటికీ ఇటీవలే కూల్చేశారని రైతులు వాపోయారు. పాలకులు స్పందించి పశువుల దాహార్తిని తీర్చే విధంగా వెంటనే నీటితొట్టి పునర్నిర్మించాలని వారు కోరుతున్నారు. కాగా తొట్టి కూల్చేయడంతో అక్కడ బిగించిన నల్ల నుండి నీరు వృధాగా పోతున్నా పట్టించుకోకపోవడం శోచనీయం.

# బిఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య

◆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్

**గణపురం ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** బి ఆర్ఎస్ కుట్రవల్లే రాజలింగమూర్తి హత్య జరిగిందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేపాక రాజేందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాగెల్లి రాజలింగమూర్తి హత్య బి ఆర్ ఎస్ పార్టీ కుట్రేనని. నాగేల్లి రాజలింగమూర్తి హత్య భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు. భూపాలపల్లి మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుకు సంబంధం ఉందని ఈ హత్యలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు మాజీ సీఎం కేసీఆర్ కనుసన్నల్లో హత్య జరిగిందని ఇట్లాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. ఇది కేవలం కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిని ప్రశ్నించినందుకే హత్య చేయడం జరిగిందని విమర్శించారు. హత్యలో ఎంత పెద్ద నాయకులు ఉన్నా . పూర్తిస్థాయి విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించి రాజలింగమూర్తి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్. సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ. మాజీ ఎంపీటీసీ దూదయ్య.మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సీనియర్ నాయకులు ఇమ్మడి వెంకటేశ్వర్లు. దూడపాక దుర్గయ్య. మాజీ వార్డ్ మెంబర్‌లు గంధం ఉదయాకర్ మోటం రాజేష్ యూత్ నాయకులు దిండు రమేష్.పాల్గొన్నారు.

# అంచలంచలుగా ఎదుగుతూ మహమ్మద్ రషీద్

**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన.మహమ్మద్ యాకూబ్ అలీ,అంకూస్ భీగారల ఆరోవ సంతానంలో చివరి మహమ్మద్ రషీద్, కొత్తపల్లి గ్రామంలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు కొత్తపల్లి గ్రామంలో చదివాడు.ములకనూరు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఎనిమిదవ నుండి పదవ తరగతి ఫస్ట్ క్లాసులో పాస్ అయి.ఆ తరువాత హుజూరాబాద్ జూనియర్ కాలేజి లో 1981-83 బైపిసి లో ఫస్ట్ ర్యాంకులో పాస్ అవ్వడం జరిగింది.అ తరువాత ఫిబ్రవరి 2-1984,లో శుకురాతో వివాహం జరిగింది.అ తరువాత ఎల్కతుర్తి మండలం గోపాలపురంలో 1984- నుండి 1989 వరకు డైలీ వాజ్‌గా పట్టు పరిశ్రమ చాకీ సెంటర్‌లో పనిచేయడం జరిగింది.1989 లో టెక్నికల్ అసిస్టెంట్ గా స్కేల్ పోస్ట్‌లో జేను అయి.1993లో టెక్నికల్ ఆఫీసర్‌గా ప్రమోషన్ వచ్చింది.అ తరువాత 2015లో అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్‌గా ఆగస్టు 2018లో ప్రమోషన్ తో తిరిగి ఆరు సంవత్సరాల తర్వాత కరీంనగర్ జిల్లాకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్‌గా అంచలు అంచలుగా ప్రమోషన్ లతో ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బాస్ అవ్వడం కొత్తపల్లి గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామస్తులు వారు మాట్లాడుతూ మహమ్మద్ రషీద్ ఎంతో కష్టపడి చదివి అంచలంచలుగా ప్రమోషన్ను సాధించడం మా గ్రామానికి గౌరవంగా ఉందని అన్నారు.వీరికి నలుగురు అన్నలు,ఒక అక్క ఉన్నారు.ప్రస్తుతం ఒక కుమారుడు యుండి.స్టాలిన్ బేగ్ నాట్స్ స్కూల్ అసిస్టెంట్ ఒక కూతురు హసీనా బేగం, కాకతీయ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. మహమ్మద్ రషీద్ సతీమణి యండి.శుకురా వైద్య ఆరోగ్య శాఖలో ఏయన్‌యంగా 1993 నుండి పనిచేస్తూ ప్రజల, అధికారుల,మన్ననలు పొందింది. ఆమె మా మా గ్రామానికి కోడలుగా వచ్చి మా గ్రామాని చెందిన.శుకురా 2020లో రాష్ట్ర పతి చేతుల మీదుగా ఢిల్లీలో నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు తో పాటుగా నగదు పారితోషికం కూడా పొందడం మా గ్రామానికి ఆమె పేరు ప్రతిష్టలు సంపాదించారని మాకెంతో సంతోషంగా ఉందన్నారు.మా గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు అందరం కలిసి సంతోషంగా సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ రషీద్ కరీంనగర్ జిల్లాకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రషీద్ ను మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ వారిని శాలతో ఘనంగా సన్మానించారు. రాగం రమేష్ లింగుస్వామి నాగుల మహేష్ చంద్రశేఖర్ రెడ్డి సన్మానంలో ఉన్నారు.



# కుమ్మరి కులాన్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలి

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**వరంగల్ శంబునిపేటలోని మాధవ హాస్పటల్ నందు కుమ్మరి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజగోపాల్ ఆకారపు మాట్లాడుతూ కుమ్మరి కులాన్ని సంఘటితం చేయడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేస్తూ, ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కుల వృత్తిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి ఆధునిక యంత్రాలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో చలామణి అవుతున్న వివిధ కుమ్మర సంఘాలన్నీ ఏకతాటిపైకి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల అభివృద్ధిలో మేధావుల పాత్ర ఎంతో అవసరమని.. అందుకు పలు రంగాల మేధావులు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ చీఫ్ నాంపల్లి శ్రీనివాస్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రమేష్, ప్రముఖ వ్యాపారి




విజ్జిగిరి రమేష్ మూర్తి, న్యాయవాది మాధవ శంకర్, కుల సంఘాల ప్రతినిధులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, కందికొండ వేణుగోపాల్ ప్రజాపతి, ఆకారపు మోహన్, సారంగపాణి, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కురుమల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కురుమ కులస్తులకు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలోని సుద్ధ రేవుల ఆనకట్టను పరిశీలించారు. గ్రామస్తుల కోరిక మేరకు లోలెవెల్ బ్రిడ్జి, రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు,



ఆయా గ్రామాల నాయకులు, కురుమ కులస్తులు, పాల్గొన్నారు.

# నూతన వస్త్ర పుష్పాలంకరణకు హాజరై ఆశీర్వదించిన మెపా

**చెన్నారావుపేట, ఫిబ్రవరి23(జనంసాక్షి):** చెన్నారావు పేట మండల కేంద్రానికి చెందిన హంస విజయ్- సంధ్య ముదిరాజుల కూతురు శాన్విత ముదిరాజ్ నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) వ్యవస్థాపక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హాజరై ముదిరాజ్‌ల ఆరాధ్య దేవత పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వదించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇంట్లో ఆడ పిల్లలను చదివించాలని, ఆడపిల్లల చదువు కుటుంబానికి వరమని ఈ సందర్భంగా వచ్చిన మహిళలకు ఉపోద్ఘాతం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగారపు రామక్రిష్ణ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, పొన్నం కృష్ణ, హంస ప్రతాప్, అనిల్, రాజు, గోనెల బిక్షపతి, తాడెం రామచంద్రు, సాధబోయిన అశోక్, దాసరి కట్టమల్లు, కుక్కల రామచంద్రు, దాసరి సాయిమల్లు, దాసరి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికి ప్రచారం

**మల్హార్, ఫిబ్రవరి 23(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం మల్లారం గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఈరోజు ఇంటింటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు, మన తెలంగాణ రాష్ట్రంలో కూడా అందాల అంటే తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉంది. దానిలో భాగంగానే ఈరోజు తెలంగాణలో జరుగుతున్నటువంటి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మాజి మండల అధ్యక్షులు గంగాధర్, సమ్మయ్య, మండల కన్వీనర్ బొమ్మణ భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ ఆత్మకూరు స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం షెడ్డు నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శ్రీ కంట మహేశ్వర స్వామి ఆలయం సమీపంలో కల్లు మండువా వద్ద షెడ్డు నిర్మాణానికి కీ.శే. మదూరి మల్లమ్మ - వెంకటకిష్టయ్యల జ్ఞాపకార్థం వారి కుమారుడు మదూరి సమత - వరద రాజు రూ. 1 లక్ష విరాళంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం పెద్ద మనిషి మేడి ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షులు కత్తి స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, బండి రమేష్, మేడి సుధాకర్, తాళ్ళ సమ్మయ్య, బుడిగె వెంకన్న, రామగోని రవి, పరుమాండ్ల గణేష్, మేడి సాయిలు, మేడి వీరస్వామి, మేడి సాయి కృష్ణ, గోపగాని నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దినకర్మలో పాల్గొని పరామర్శ

◆ మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి

**మహా ముత్తారం,(జనంసాక్షి) :**ఈ ఐటీ పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముతారం మండలంలోనికనుకునూరు, గ్రామానికి చెందిన ఆలం శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి వారి దినకర్మలో పాల్గొని వారికి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ తోలం వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆతుకూరి పోచయ్య, నాయకులు తిరుపతి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 23 , (జనంసాక్షి) :** మడికొండ లోని ఎలుకుర్తి క్రాస్ రోడ్‌లో గల టిఆర్ ఫార్మ్ రిసార్ట్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం రోజున ఓ ఛానల్ రిపోర్టర్ వెంకట్ బావమరిది రాజబాబు- వినీల వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని నూతన వధూవరులను దీవించి శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ వెంకట్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సోమిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తోబుట్టువుగ జంగిటి విద్యనాథ్



**బచ్చన్నపేట ఫిబ్రవరి 23(జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం భార్యాభర్తలు అల్వాల మధు అరుణ మృతి చెందగా అనాధగా మిగిలిన వారి కూతురు వివాహ విషయం స్థానిక కాంగ్రెస్ ఎమ్మార్పీఎస్ నాయకులు సామాజిక కార్యకర్త. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ కు సమాచారం అందించగా అమ్మాయి వివాహానికి తోబుట్టువుల నేను ఉంటానని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్వాల ఎల్లయ్య.గుర్రపు బాలరాజు.రమేష్.ఎద్దు నాగయ్య.కూరాకుల రవి.మహాత్మ చారి. అంజయ్య. ఎమ్మార్పీఎస్ నాయకులు పైసా రాజశేఖర్. అల్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- 50 కిలోల బియ్యం అందించిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామంలోని నెంబర్ 1 కాలనికి చెందిన కొంకటి లింగయ్య ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుల నన్నెబోయిన రమేష్ యాదవ్ 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, మాజీ ఎంపీటిసి గుగులోతు ఈర్యానాయక్, మెంతుల రమేష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, నాయకులు కందిక సునీల్, కొమ్ముల బాబు, జంగిలి సమ్మయ్య, ఈసంపెల్లి ఐలయ్య, టేకుల కుమారస్వామి, కనకయ్య, రాందన్, కొంకటి రమేష్, కన్నం ప్రభాకర్, జంగిలి శ్రీను, పైస బాబు, మాదాసి ప్రవీణ్, ఆకులపెల్లి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలి



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ట్రస్మా ప్రయివేట్, పాఠశాలల సంఘం రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు కొత్తకొండలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే బోధన బోధనేతర సిబ్బంది సమస్యల కోసం పోరాడే వ్యక్తి, ఎన్ఐఓఎస్ ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష మందికి పైగా డిస్టెన్సులో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడానికి కారకుడు యాదగిరి శేఖర్ రావు అని అన్నారు.మేధావులు విద్యావంతులకు, పట్టభద్రులు, నిరుద్యోగులు అందరూ ఫిబ్రవరి 27 వ,తేదీ రోజు జరిగే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని యాదగిరి శేఖర్ రావు (సీరియల్ నెంబర్.47)కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు బేరే యాదగిరి,కొండబత్తిని రాజేశం, పెగడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పక్కనే ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను ఏర్పాటు చేయడం ప్రమాదకరం

- నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో నర్సంపేట- నెక్కొండ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన విద్యుత్ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా ఉంటుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ట్రాన్స్ ఫార్మర్ ఎక్కడ ఉందో అక్కడే దిమ్మెను నిర్మాణం చేయాలని సూచించారు. రోడ్డు పక్కన నిర్మించడం వల్ల వాహనాదారులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ కోసం నిర్మించిన దిమ్మెను తొలగించాలని కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నే గెలిపించండి

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



**మల్హర్, ఫిబ్రవరి 23(జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్నూరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు. ఆదివారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమూర్తి,నాయకులు బొమ్మ మల్లారెడ్డి, బత్తుల రవీందర్, మేకల రవి, మీసాల సంపత్, అట్టెపు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో రద్దీగా మారిన హేమాచలుడి క్షేత్రం



**మంగపేట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు నరసింహుడి క్షేత్రమునకు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. భక్తులు వరంగల్, ఖమ్మం, హైద్రాబాద్, విజయవాడ వంటి వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా భక్తులు చింతామణి జలపాతం వద్ద పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామి వారిని అలాగే ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు స్వామివారి ఆలయ చరిత్ర విశిష్టతను తెలిపి స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ సీతారాములు, రికార్డు అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సిబ్బంది శేషు, అజయ్, గణేష్, నవీన్, మహేష్, నాగార్జున్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు జరుగనున్నదని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ములకనూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు అని అన్నారు.కావున హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.ఈ సమావేశ స్థలం డ్రీమ్ ల్యాండ్ గార్డెన్‌లో జేబీఎస్ బస్టాండ్ దగ్గర సికింద్రాబాద్‌లో ఉదయం 11 గంటలకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

## గుడిని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**లింగాల ఘణపురం ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**సిరిపురం గ్రామ చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ గుడినీ ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొండబోయిన సంపత్ యాదవ్ అన్నారు. ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన కట్ట మైసమ్మ గుడి నీపరిశీలించారు, అనంతరం మాట్లాడుతూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా గుడులను ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేవాలయాలపై దాడులు చేస్తే ప్రజలు బుద్ధి చెప్తారన్నారు గుడిని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు చౌదర్పల్లి సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిమిడి నాగరాజు, కాలే గణేష్, నాగరాజు, యాకుబ్, నరేష్, కృష్ణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ఖానాపూర్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**ఇటీవల పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాదంలో 10 ఇండ్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న సత్యసాయి సేవా సంస్థ నిర్వాహకులు బుధవారం బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవ జిల్లా అధ్యక్షుడు భీమ్ సింగ్ మాట్లాడారు. బాధిత కుటుంబాలకు బియ్యము, పప్పు, గోధుమపిండి, గోధుమ రవ్వ, నూనె మొదలైన 12 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.